తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
పేజీలు : 08
శుక్రవారం
13 డిసెంబర్ 2024
Follow :

# 14 నుండి నూతన మెనూ అమలు చేయాలి




జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

జిల్లాలోని అన్ని గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో ఈనెల 14వ తేదీ నుండి ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీల కనుగుణంగా నూతన మెనూ అమలు కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.

గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఈ నెల 14 న డైట్ చార్జీల పెంపు నూతన మెనూ అమలు ప్రారంభ కార్యక్రమం నిర్వహణ, గురుకుల హాస్టల్ విద్యార్థుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలపై ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనార్టీ గురుకుల పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాల్ లు, వసతి గృహాల సంక్షేమ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**గ్రూప్ -2 పరీక్షలు సాఫీగా పకడ్బందీగా నిర్వహించాలి**

ఈనెల 15,16 వ తేదీలలో నిర్వహించే గ్రూప్ 2 పరీక్ష లు సాఫీగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈ నెల 15,16 తేదీల్లో జరగనున్న గ్రూప్ -2 పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్ లతో సమావేశాన్ని నిర్వహించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో పరీక్ష గదులలో సి.సి.కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రీజినల్ కో-ఆర్డినేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అరగంట ముందే రండి




## ..లేదంటే గేట్లు మూసివేస్తారు

**గ్రూప్ - 2 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి**

**గ్రూప్-2 పరీక్షకు 16 కేంద్రాల్లో**

**5855 మంది అభ్యర్థులు**

**మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**

**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 12 ( జనం సాక్షి) :** జిల్లాలో గ్రూప్ - 2 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో , అడిషనల్ ఎస్పీ మహేందర్ , డిఆర్ఓ భుజంగరావు, మెదక్ ఆర్డీఓ రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి, ప్రిన్సిపల్ హుస్సేన్ లతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ గ్రూప్ - 2 పరీక్ష నిర్వహణ, బయోమెట్రిక్ విధానంపై చీఫ్ సూపరింటెండెంట్ లు, ఐడెంటిఫికేషన్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ లు, డిపార్టుమెంటల్ అధికారులు, లోకల్, జాయింట్ రూట్ అధికారులు, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. (783) గ్రూప్-2 పోస్టులకు గాను నాలుగు పేపర్ల వారీగా ఈ నెల 15వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ - 1 పరీక్ష, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్ - 2 పరీక్ష, అలాగే 16వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ - 3 పరీక్ష, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్ - 4 పరీక్ష జరగనుందని తెలిపారు. జిల్లాలో మొత్తం (5,855) మంది అభ్యర్థులు (16) పరీక్ష కేంద్రాల్లో ఈ గ్రూప్-2 పరీక్షకు హాజరుకానున్నట్లు వివరించారు. మెదక్-11, నర్సాపూర్ -03,అలాగే చీఫ్ సూపరింటెండెంట్ లు (16), డిపార్టెంటల్ అధికారులు (16), అబ్జర్వర్ లు (16), ఫ్లయింగ్ స్క్వాడ్ లు (5), బయోమెట్రిక్ అధికారులు (44), ఐడెంటిఫికేషన్ *మిగతా 8లో..*



## బీసీ బాలికల వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్

**నాగర్ కర్నూల్, ఆర్సీ, డిసెంబర్ 12(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహాన్ని స్పెషల్ ఆఫీసర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి. అరుణ రెడ్డి గురువారం రాత్రి సందర్శించారు. విద్యార్థులకు భగవద్గీత తో పాటు వివేకానందుడు తదితర ప్రముఖుల జీవిత చరిత్ర పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను వినియోగించుకొని అత్యున్నత స్థాయికి ఎదగాలని, ఈ దిశగా వసతి గృహ పర్యవేక్షకులు శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో హెచ్ డబ్ల్యు ఓ తరంగిణి పాల్గొన్నారు.



# వసతి గృహాల్లో సదుపాయాలపై ఆరా

**నిరంతరం తనిఖీలు చేపట్టాలి : వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి బ్యూరో డిసెంబర్12 (జనంసాక్షి)**

ప్రభుత్వ హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం మెస్, కాస్మోటిక్ చార్జీలు భారీగా పెంచిన నేపథ్యంలో డిసెంబర్ 14వ తేదీన వసతి గృహాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో ప్రభుత్వ హాస్టల్స్, రెసిడెన్సియల్ స్కూల్స్‌లో ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ అంశంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం మెస్ చార్జీలు 40%, కాస్మెటిక్ చార్జీలు 200% భారీగా పెంచిన నేపథ్యంలో డిసెంబర్ 14వ తేదీన వసతి గృహాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ఆ రోజున మండల స్థాయి అధికారులు హాస్టల్స్ లో నిర్వహించే కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా హాజరు కావాలని ఆదేశించారు. ముఖ్య అతిథులు వసతి గృహాల్లో సదుపాయాలు, పరిస్థితులను తనిఖీ చేయాలన్నారు. విద్యార్థులతో మీటింగ్ పెట్టాలన్నారు.విద్యార్థుల తల్లులను కూడా కార్యక్రమానికి ఆహ్వానించాలని చెప్పారు. వారందరికీ కార్యక్రమం రోజున మంచి భోజనం ఏర్పాట్లు కూడా చేయించాలని సూచించారు. కార్యక్రమం నిర్వహణలో డీసీఓ లు కీలక పాత్ర పోషించాలన్నారు.సమావేశంలో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, అన్ని సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, డీసీఓ లు, ప్రభుత్వ వసతి గృహాల ప్రిన్సిపల్స్, ఎమ్మార్వో లు, ఎంపిడివో లు, ఎంపీఓ లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**డిసెంబర్17 సీఎం కప్ టోర్నమెంట్**

సీఎం కప్ టోర్నమెంట్ లో భాగంగా డిసెంబర్ 17వ తేదీ నుంచి నిర్వహించబోయే జిల్లాస్థాయి ఆటల పోటీలకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి సీఎం కప్ ఆటల పోటీల నిర్వహణపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ సీఎం కప్ టోర్నమెంట్ లో భాగంగా డిసెంబర్ 17వ తేదీ నుంచి నిర్వహించబోయే జిల్లాస్థాయి ఆటల పోటీలకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇప్పటికే గ్రామ, మండల స్థాయిలో ఆటల పోటీలు పూర్తయ్యాయని, అక్కడ గెలిచిన క్రీడాకారులు జిల్లా స్థాయిలో డిసెంబర్ 17, 18, 19 తేదీల్లో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో పాల్గొనున్నట్లు చెప్పారు. క్రీడల నిర్వహణకు సంబంధించి వ్యాయామ ఉపాధ్యాయులను కేటాయించాలని జిల్లా విద్యాశాఖ అధికారికి ఆదేశించారు. అదేవిధంగా, క్రీడలు నిర్వహించబోయే ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో వైద్య సదుపాయాలు కూడా ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. ఈ క్రీడలను విజయవంతం చేయాల్సిందిగా అధికారులకు సూచనలు చేశారు. సమావేశంలో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సుధీర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సురేష్, ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# సిపిఎం రాష్ట్ర 4,మహాసభలను జయప్రదం చేయండి

- మహాసభల గోడ పత్రిక విడుదల
- సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి.ప్రవీణ్ కుమార్




**సదాశివపేట డిసెంబర్ 12(జనంసాక్షి) :** సిపిఎం జాతీయ గుర్తింపు కలిగి నిరంతరం పేదలు కార్మికులు ఉద్యోగులు కష్టజీవులు హక్కుల కోసం పోరాడుతున్న పార్టీ, ప్రజాస్వామ్యం లౌకిక విధానం సామాజిక న్యాయం కోసం పనిచేస్తున్న సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు జనవరి 25 నుండి 28వ తేదీ వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్నాయని ఈ మహాసభలలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి.ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈరోజు మహాసభల జయప్రదం చేయాలని గోడ పత్రికను సదాశివపేట సిపిఎం ఆఫీస్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా వి.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అంతరిస్తున్న నయా ఉదారాబాద్ ఆర్థిక విధానాలు పారిశ్రామిక రంగాన్ని వ్యవసాయ రంగాన్ని దివాళించాయి అన్నారు. దేశంలో పేద ప్రజలకు విద్య వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షగా మారింది. ఆర్థిక అసమానతలు పెద్ద ఎత్తున పెరిగాయి ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం అంబానీ ఆధారిలాంటి బడా కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా అమ్మేస్తుంది. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచి పేద మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపుతుంది కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రభుత్వ రంగ పరిశ్రమ రక్షణ కోసం సిపిఎం పోరాటాలు నిర్వహిస్తుంది అన్నారు సదాశివపేట ప్రాంతంలో ఇళ్ల స్థలాల కోసం కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న పార్టీ సిపిఎం అన్నారు. సింగూరు జలాలు ఈ మండలానికి సాగుకు త్రాగుకు ఇవ్వాలని పెద్ద ఎత్తున పోరాటం నిర్వహించింది సిపిఎం. ప్రజల తరఫున నిలబడి పోరాడుతున్న సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర మహాసభలు జనవరి 25 నుండి 28వ తేదీ వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్నాయని అన్నారు ఈ మాసభలు జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట సిపిఎం పార్టీ ఏరియా కమిటీ సభ్యులు టి అనిల్ భూషణం ఏ సబ్ ఎండి ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు

# మాజీ సర్పంచ్ రుక్మదిన్ మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

- కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్.

**కల్వకుర్తి డిసెంబర్ 12, (జనంసాక్షి):** రుక్మద్దీన్ మరణం బిఆర్ ఎస్ పార్టీకి తీరని లోటునిమాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. కల్వకుర్తి మండల పరిధిలోని జీడిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రుక్మిద్దీన్ గత వారం రోజుల కింద గుండెపోటుతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జీడిపల్లి గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ రుక్మ దిన్ గ్రామ సర్పంచిగా ఎన్నో సేవలు అందించి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేశాడు అని గుర్తు చేసుకున్నారు. అంతేకాక రుక్మద్దీన్ సేవలను గుర్తించి మండల కోఆప్షన్ సభ్యునిగా అవకాశం ఇచ్చామని తెలిపారు. ఆయన మరణించడం బిఆర్ఎస్ పార్టీకి తీరంలోటని బాధాకరమని తెలిపారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ



పట్టణ అధ్యక్షుడు మధు, ఆప్షన్ నెంబర్ మనోహర్‌రెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, ఉప సర్పంచ్ కాజా, మాజీ ఎంపిటిసి మల్లేష్ యాదవ్, టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు వట్టెపుకిషోర్, తాంద్ర తిరుపతి, వట్టేపుగణేష్ తదితరులు ఉన్నారు.

# కోహెడ మండల రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు



- కోహెడ ఎంపిడిఓ గడ్డం క్రిష్ణయ్య

**కోహెడ డిసెంబర్ 12, (జనంసాక్షి):** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడీఓ కృష్ణయ్య ఆదేశాల మేరకు ఇంచార్జి ఎంపిఓ యం శోభ అధ్యక్షతన కోహెడ మండల రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. మండలం లోని 27 గ్రామాలలోని మొత్తం ఓటర్లు 37,644 కాగా పురుషులు 18,599, మహిళలు 19044, ఇతరులు 1 మండలంలోని అన్ని గ్రామాలలో మొత్తం వార్డులు 244 - పోలింగ్ కేంద్రాలు 244 గతంలో ఉన్న పోలింగ్ కేంద్రాల అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఎంపిడిఓ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెరుగు నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల ప్రధానకార్యదర్శి వేల్పుల వెంకటస్వామి, సిపిఐ మండల కార్యదర్శి ముంజ గోపి గౌడ్, బిఎస్‌పి మండల అధ్యక్షుడు వేల్పుల మహేష్ అలాగే వివిధ పార్టీల నాయకులు పిల్లి నర్సయ్య, తిప్పారపు నాగరాజు, పొలవేని కుమారస్వామి, బండారు లక్ష్మణ్, చల్ల సత్తిరెడ్డి, కొమ్ముల రాంచంద్రరెడ్డి తదితరులున్నారు.

# పవిత్రది ముమ్మాటికి వరకట్నపు హత్యే

- సీఎంఎస్ రాష్ట్ర కన్వీనర్ జ్యోతి

**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 12, జనంసాక్షి :** పవిత్ర ది ముమ్మాటికి వరకట్నపు హత్యనేనాని సిఎంఎస్ రాష్ట్ర కన్వీనర్ జ్యోతి అన్నారు. బోయ పవిత్ర, కుమ్మరి వినయ్ రెండు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహము చేసుకొని గద్వాల్లో ఉంటున్నారనీ, మొదటినుంచి వినయ్ పవిత్రను సరిగ్గా చూసుకోలేదనీ, వినయ్ పవిత్రను కట్నం కొరకు వేధిస్తూ తరచు కొట్టేవాడని పవిత్ర తల్లిదండ్రులు చెప్పారనీ, పవిత్ర బీటెక్ అయిపోయి ప్రస్తుతం ఎంబీఏ చేస్తుందనీ, ఈమె ఉద్యోగం వస్తే తన దగ్గర ఉండదని పవిత్ర సర్టిఫికెట్స్ వినయ్ దగ్గర పెట్టుకున్నందుకు వినయ్ పై మల్దకల్



పిఎస్‌లో పవిత్ర ఫిర్యాదు చేసిందనీ, ఈనెల 8వ తేదీ నుండి పవిత్ర ఫోను స్విచ్ ఆఫ్ అని వస్తున్నట్లు ఆమె తండ్రి చెబుతున్నాడనీ, అప్పట్నుంచి వీళ్ళు ఆందోళనగా ఉన్నారనీ, కులాంతర వివాహమైనందున కుమ్మరి కులానికి చెందిన వినయ్, బోయ కులానికి పవిత్ర, పవిత్ర తల్లి తండ్రులను వినయ్ పట్టించుకునేవాడు కాదని పవిత్ర చెల్లి చెప్పిందని, ఆదివారం రోజు ఇద్దరి మధ్య గొడవ జరిగి, డిసెంబర్ 10 మానవ హక్కుల దినంరోజు వినయ్, పవిత్రని చంపేశాడని, మానవ హక్కుల దినంరోజు మహిళలకు జీవించే హక్కు లేదని పవిత్ర మరణం రుజువు చేసిందని, గద్వాల జిల్లాలో జరుగుతున్న అసహజ మరణాలపై పోలీసులు న్యాయ విచారణ జరిపించాలని, పవిత్ర తల్లిదండ్రుల ఫిర్యాదు ప్రకారము పవిత్ర కేసును అసహజ మరణం కాకుండా వరకట్న హత్యగా నమోదుచేసిన పోలీసులు, దర్యాప్తు కూడా త్వరగా చేసి, కోర్టులో చార్జిషీట్ త్వరగా నమోదు చేయాలని చైతన్య మహిళా సంఘం డిమాండ్ చేస్తుందని జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో చైతన్య మహిళా సంఘం గద్వాల జిల్లా కార్యదర్శి రేవతి, సభ్యురాలు వెంకటమ్మ పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకపోతే చర్యలు : సుదర్శన్ రావు



**కృష్ణ, డిసెంబర్ 12, (జనంసాక్షి):** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకపోతే చర్యలు తప్పవని జిల్లా ఇంటర్ విద్యాధికారి సుదర్శన్‌రావు అన్నారు. గురువారం కృష్ణ కేజిబివి పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.మధ్యాహ్న భోజనంలో పూర్తి జాగ్రత్తలు పాటించాలనీ, బియ్యం లో పురుగులు, రాళ్లు లేకుండా జాగ్రత్త.లు చూసుకోవాలనీ, కూరగాయలు తాజాగా ఉండేటట్లు తెచ్చుకోవాలని సుచించారు. కెజిబివి ఉద్యోగిని సిబ్బందికి అకాడమిక్ సంబంధించిన తగు సూచనలు చేసి, రికార్డ్స్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మండల విద్యాధికారి శ్రీ నిజాముద్దీన్ అదేవిధంగా కేజీబివి ఉద్యోగినిలు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి

**వనపర్తి, డిసెంబర్12, (జనంసాక్షి):** మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గురువారం పలు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. రాజపేట గ్రామములో తెలుగు వెంకటయ్య కుమారుడు పవన్ కళ్యాణ్ వివాహం హరితతో జరిగింది. పెబ్బేరు వల్లభ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జానంపేట సురేష్ రెడ్డి కూతురు ప్రవల్లిక వివాహం యోగానంద రెడ్డితో జరిగింది. అంజనగిరి గ్రామములో మేకల సుధాకర్ బారతమ్మల కుమారుడు మేకల వెంకటేష్ వివాహం దీపికతో జరుగగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆయా వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాక్షలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు మాధవ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, టి.ఎన్.ఎల్లారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, వెంకటస్వామి, మేకల రవికుమార్, దర్మెందర్, భాస్కర్, బాలు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల విస్తరణ పనులను వేగంగా పూర్తి చేయాలి





- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో డిసెంబర్ 12, (జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలో పెండింగ్ లో ఉన్న రహదారుల విస్తరణ పనులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.గురువారం జిల్లా కేంద్రంలో రహదారులు భవనాల శాఖ పరిధిలో పెండింగ్లో ఉన్న పనులను క్షేత్రస్థాయికి వెళ్లి కలెక్టర్ పరిశీలించారు.కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక చింతల హనుమాన్ దేవాలయం దగ్గర రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగాపెండింగ్ లో ఉన్న రోడ్డును వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా పానగల్ రోడ్డులో కూడా పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. స్థానికంగా ఉన్న ఆర్ అండ్ బి అతిథి గృహంలో కావలసిన ఏర్పాట్లు పూర్తి చేసి సంక్రాతి పండగలోపు వాడుకలోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఆర్ అండ్ బి అతిథి గృహం ముందు కాంపౌండ్ వాల్ తోపాటు, ముందు ఉన్న కాలువకు రిటైనింగ్ వాల్ నిర్మించి సిసి రోడ్డు కూడా వేయాలని ఆదేశించారు.ఆర్ అండ్ బీ కార్యనిర్వాహక ఇంజనీర్ దేశ్యా నాయక్, డిఈ సీతారామస్వామి, తాసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఘనంగా ఆంజనేయస్వామి ఇరుముడి



**పెబ్బేరు డిసెంబర్ 12, (జనంసాక్షి) :** పెబ్బేరు మిట్ట ఆంజనేయ స్వామి దేవాలయంలో పివి లక్ష్మీకాంతాచార్యులు గురుస్వామి ఆధ్వర్యంలో గురువారం ఆంజనేయ స్వామి మాలధారణ ధరించిన స్వాములు మండల దీక్ష పూర్తి చేసుకున్నారు. ఇరుముడి ధరించి పెబ్బేరు మిట్ట భక్తాంజనేయం గుడి నుండి మద్దిమడుగు ఆంజనేయ స్వామికి ఇరుముడి సమర్పించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి నటరాజ్ గురుస్వామి ఎం. రవీందర్రావు డిసిసి చైర్మన్ ఈ రంగారెడ్డి సింగిల్ విండో చైర్మన్ కోదండరాం రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఈ సంజీవ రెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సువార్త పండుగ పోస్టర్ విడుదల



**బిజినేపల్లి, డిసెంబర్ 12, (జనంసాక్షి) :** డిసెంబర్ 25 క్రిస్టమస్ పండుగ సందర్భంగా మండల కేంద్రంలోని రేమ చర్చ్ ఆధ్వర్యంలో ఈనెల 14వ తారీఖున సువార్త పండుగ కు సంబంధించిన పోస్టర్‌ని విడుదల చేశారు.ఈ సందర్భంగా రేమ చర్చ్ పాస్టర్ అమ్మ మరియమ్మ మాట్లాడుతూ డిసెంబర్ 14వ తేదీన జరగబోయే సువార్త పండుగ వేడుకల్లో ప్రజలందరూ పాల్గొని, దేవాది దేవుని ఆశీర్వాదం పొందాలని పిలుపునిచ్చారు. ఈ సువార్త పండుగలకు పాస్టర్స్ హాజరై వాక్యోపదేశం చేయనున్నట్లు తెలిపారు. రేమా చర్చ్ సంఘస్తులు బిజినపల్లి మండల మరియు నాగర్ కర్నూల్ జిల్లా సేవకులు కూడా సహకరిస్తున్నట్లు. ఆమె తెలిపారు.సంఘ పెద్దలు ముంగి నరసింహ, మంగి ఇస్తారయ్య, హుస్సేన్, నరసింహ, వాసు, భగవంతు, రాజు, ఉన్నారు.

## పంచాయితీ ఎన్నికల పై అఖిల పక్ష సమావేశం



**మాగనూర్ డిసెంబర్ 12 (జనంసాక్షి):** రానున్న పంచాయితీ ఎన్నికలపై గురువారం స్థానిక మండల పరిషత్ కార్యలయంలో ఎంపీడీవో రహ్మతుద్దీన్ అధ్యక్షతన అఖిల పక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల పోలింగ్ బూత్‌ల ఏర్పాటు, ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలిపాలని ఎంపీడీఓ అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల కొరకు డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ పై చర్చించడం జరిగిందని ఉన్నారు. ఎన్నికల కమిషన్ షెడ్యూల్ మేరకు ఆల్ పార్టీ మీటింగ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఆనంద్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నుండి కే. ఎల్లారెడ్డి, బిజెపి పార్టీ నుండి జి. నారాయణ, సిపిఎం నుండి పి. ఆంజనేయులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ కింద పడి బాలుడు మృతి



**బిజినేపల్లి, డిసెంబర్ 12,(జనంసాక్షి) :** ట్రాక్టర్ కిందపడి ఓ బాలుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకున్నది ఎస్సై కే శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన బత్తుల రాములు అనూష దంపతులకు చెందిన కుమారుడు నితీష్7. అనే బాలుడు గురువారం ఉదయాన్నే కిరాణా దుకాణానికి బిస్కెట్స్ కొనుక్కోవడానికి వెళుతుండగా మండల కేంద్రానికి చెందిన ఏపీ 26 ఏ ఆర్ 32 34 అనే నెంబర్ గల ట్రాక్టర్ కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు మృతుడి తండ్రి బత్తుల రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.

# క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడానికే సీఎం కప్







**వెల్దుర్తి డిసెంబర్ 12, (జనంసాక్షి) :** క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడానికి గౌరవ సీఎం రేవంత్ రెడ్డి సీఎం కప్ ను నిర్వహించడం జరిగిందని కాంగ్రెస్ జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి అన్నారు సీఎం కప్ విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరై గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో ఉన్న క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీయడమే లక్ష్యంగా క్రీడలను ప్రోత్సహించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆయన అన్నారు ముఖ్యంగా గెలిచిన క్రీడాకారులు పొంగిపోవద్దని ఓడిన క్రీడాకారులు నిరుత్సాహ పడవద్దని గెలుపు ఓటమిలో సహజమేనని ఆయన అన్నారు గెలుపొందిన క్రీడాకారులకు ఆయన శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థయి వరకు వెల్దుర్తి మండలానికి మంచి పేరు తేవాలని ఆయన అన్నారు. వెల్దుర్తి ఎస్ఐ రాజుతోపాటు వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, వెల్దుర్తి మండల పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి మరియు ఎంపీడీవో తదితర కాంగ్రెస్ నాయకులు మరియు పీఈటీలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీని పరామర్శించిన పృథ్వీరాజ్



**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్12, (జనంసాక్షి) :** తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ ఏర్పాటు కోసం అహర్నిశలు పోరాటం చేసిన మాజీ ఎమ్మెల్సీ ఆర్.సత్య నారాయణ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని మంజీరా రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్ ఆయన పరామర్శించారు. గురువారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి లోని ఎమ్మెల్సీ నివాసంలో కలిసి ఆరోగ్యంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్సీ ఆర్. సత్య నారాయణ తెలంగాణ పోరాటంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమం కోసం ఎమ్మెల్సీ పదవి కూడా వదులుకున్నారన్నారు. సత్యనారాయణ ఉద్యమం చేసిన సమయంలో ఎంతోమందికి ఆదర్శంగా నిలవడంతో చాలామంది ఉద్యమంలోనికి రావడం జరిగిందన్నారు. ఉద్యమం ఉవ్వెత్తుల ఉన్న సమయంలో జిల్లాకు పెద్దదిక్కై ఆయనే ముందున్నారని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్సీ ఆరోగ్యం బాగుపడి మళ్లీ రాజకీయాలు ముందుండాలన ఆ భగవంతున్ని కోరుకుంటున్నామని పృథ్వీరాజ్ అన్నారు. ఆయన వెంట పి. రవీందర్, మల్లికార్జున్ శెట్టి, బరతప్ప పాల్గొన్నారు.

## అభ్యంతరాల స్వీకరణకు.." హాజరుకాని అధికార, విపక్ష పార్టీల అధ్యక్షులు



**న్యాల్ కల్, డిసెంబర్ 12, (జనంసాక్షి) :** గ్రామ పంచాయతీల ఎన్నికల నిర్వహణపై.. "అభ్యంతరాల స్వీకరణ" చేపట్టనున్న ప్రత్యేక సమావే శానికి మండలంలోని అధికార, విపక్ష పార్టీలకు చెందిన ఆయా పార్టీల అధ్య క్షులు గైర్హాజరయ్యారు. గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 11:30 గంటలకు నిర్వహించే "అభ్యంతరాల స్వీకరణ" సమావేశానికి మధ్యాహ్నం మూడున్నర గంటల దాటిన అధికార కాంగ్రెస్, విపక్ష బారాస, భాజపా, తదితర ఎన్నికల గుర్తింపు పొందిన పార్టీల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు ఒక్కరు సైతం హాజరు కాలేక పోవడంతో సభ మందిరం వెల వెల బోయింది. ఎంపీడీఓ రాజశేఖర్, ఎంపిఓ సురేష్ కుమార్ లు వారి రాక కోసం గంటల తరబడి వేచి చూడాల్సి వచ్చింది. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై "అభ్యంతరాల స్వీకరణ" చేపట్టకుండానే అధికారులు సైతం ఏమీ చేయలేక వెను దిరిగి పోయారు.

# ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రత ప్రతిష్టంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ సంతోష్**





**గద్వాల నడిగడ్డ, డిసెంబర్12, (జనంసాక్షి):** ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ల వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల గోదాములో ఎలక్ట్రిక్ ఓటింగ్ మిషన్లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ను జిల్లా కలెక్టర్ సంతోష్ గురువారం సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనఖిలో భాగంగా కలెక్టర్ ఈ తనిఖీ నిర్వహించారు. గద్వాల జిల్లాకు సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌తో పాటు భద్రత నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్ భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్, సురేష్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నీతికి నిజాయితీకి నిలువెత్తు రూపం

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మిద్దె రాములు



**బిజినేపల్లి, డిసెంబర్ 12, (జనంసాక్షి) :** నీతికి నిజాయితీకి నిలువెత్తు రూపం మన ఎమ్మెల్సీ కూచుకుల దామోదర్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మిద్దె రాములు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాజకీయ జీవిత లో సుదీర్ఘ అనుభవం ఉన్న మహోన్నత వ్యక్తి ఎలాంటి అవినీతికి తావు ఇవ్వకుండా ప్రజల పక్షాన నిలిచి ప్రజా సేవే పరమావధిగా ఎంచుకొని సేవ చేశాడని కొనియాడారు. అలాంటి వ్యక్తి ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అమృత్ రెడ్డి, వెంకటస్వామి, తిరుపతయ్య, బంగారి పర్వతాలు, సైదులు, నజీర్, ముక్తార్, పండ్ల పాష, ఖలీల్, శ్రీకాంత్, సూరి. శ్రీనివాస్ గౌడ్, వాలియానాయక్, వెంకటస్వామి, భగవంతు, వెంకటేష్ గౌడ్, తదితరులు ఉన్నారు.

# సంక్రాంత్రి నుంచి రైతు భరోసా సాయం

- వ్యవసాయ రంగానికి పెద్ద పీట
- డీసీసీబీ చైర్మెన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి

**వనపర్తి, డిసెంబర్12 (జనంసాక్షి) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ సర్కార్ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తుందని, వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తున్నదని ఉమ్మడి మహబూబ్ నగర్ డీసీసీబీ చైర్మెన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి వెల్లడించారు. పంటల పెట్టుబడి కోసం సాయాన్ని సంక్రాంత్రి పండుగ నుంచి అందజేస్తుందని తెలిపారు.రూ.2 లక్షల రుణమాఫీ పూర్తి కావచ్చిందని అన్నారు. సన్న రకాల వరి ధాన్యానికి రూ.500 బోనస్ వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నందున అన్నదాతలు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా కొంటున్న ధాన్యానికి డబ్బులు జమ అవుతున్నాయని అన్నారు. రైతుల ఉచిత విద్యుత్ కు రూ.10,444 కోట్లు చెల్లింపు అటు వ్యవసాయానికి కీలకంగా మారిన ఉచిత విద్యుత్ పథకానికి ఈ ఏడాది 10 వేల 444 కోట్ల రూపాయలు సబ్సిడీ కింద విద్యుత్ సంస్థలకు చెల్లించిందని విష్ణువర్ధన్ రెడ్డి వివరించారు. రబీ సాగుకు పెట్టుబడి సాయంగా ఎకరానికి రూ. 5 వేల చొప్పున 7,625 కోట్లను 69 లక్షల 86వేల 519 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. ఇక గత కేసీఆర్ సర్కార్ హయాంలో పంటల బీమా అమలు చేయలేదు. కేంద్రం తెచ్చిన ఫసల్ బీమాలో చేరలేదు. రైతులకు మేలైంది తెస్తామని మొత్తానికే పక్కన పెట్టేశారు.కానీ రేవంత్ ప్రభుత్వం మాత్రం పంటలు నష్టపోతే రైతులకు పరిహారం అందేలా పంటల బీమా పథకాన్ని పునరుద్ధరించింది. ప్రీమియం చెల్లించేందుకు 1,300 కోట్ల రూపాయలు కేటాయించింది. అకాల వర్షాలతో పంటలు దెబ్బతిన్న రైతులకు ఎకరాకు పది వేల చొప్పున అకౌంట్లలో వేశారు. ఎవరైనా రైతులు ఏ కారణంతో చనిపోయినా 5 లక్షల రూపాయల బీమా పరిహారం బాధిత కుటుంబానికి అందిస్తోంది. రైతు బీమాకు ప్రీమియం కింద 1,455 కోట్ల రూపాయలు చెల్లించింది. గత రబీ సీజన్‌లో దాదాపు 9 లక్షల మంది రైతుల నుంచి 10,547 కోట్ల రూపాయల విలువైన ధాన్యాన్ని ప్రభుత్వం కొన్నది. వారికి కేవలం మూడు రోజుల్లోనే డబ్బులు చెల్లించిందని గుర్తు చేశారు ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి అన్ని పక్షాల నాయకులు ప్రజలు సహకరించాలని డీసీసీబీ చైర్మెన్ విష్ణువర్ధన్ రెడ్డి కోరారు.

# మధ్యాహ్న భోజనం నాణ్యతగా వండాలి

## ఎంఈఓ వెంకటేశ్వరరావు



**మల్దకల్ డిసెంబర్12 (జనంసాక్షి):** మధ్యాహ్నం భోజనం నాణ్యతగా వండి విద్యార్థినులకు అందజేయాలని కేటీ దొడ్డి ఎంఈఓ వెంకటేశ్వరరావు అన్నారు.గురువారం కేటీ దొడ్డి మండలంలో కేజీబీవీ పాఠశాల ఎంపీహెచ్ఎస్ స్కూల్లో, ఉమిత్యాల,తండాలలో ప్రాథమిక పాఠశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా కేజీబీవీ పాఠశాలలో వంటగది, మరుగుదొడ్లు,హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వంట ఏజెన్సీ వారికి గ్లౌసులు,టోపీలు, మాస్కులు ఎంఈఓ తన సొంత ఖర్చులతో ఖరీదు చేసి వారికి అందజేశారు.అలాగే అప్రాన్స్ ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి ఆధ్వర్యంలో త్వరలో అందజేయనున్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతగా వండి పెట్టాలని వంట ఏజెన్సీవారిని ఆదేశించారు.విద్యార్థుల డైనింగ్ హాల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఉమిత్యల,తాండలో ఎంపీహెచ్ఎస్,సిపిఎస్ స్కూల్ లను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలలో హెడ్మాస్టర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రూప్ 2 పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ సంతోష్.






**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 12 (జనంసాక్షి) :** గ్రూప్-2 పరీక్షలను పగడ్బందీగా, ప్రశాంతంగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. ఎం.సంతోష్ అధికారులకు ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఈనెల 15,16 తేదీలలో నిర్వహించే గ్రూప్-2 పరీక్షల నిర్వహణ పై ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్ 2 పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని పరీక్ష నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. గ్రూప్ -2 పరీక్షలను 15,16 తేదీలలో నాలుగు దఫాలుగా నిర్వహించడం జరుగుతుందని ఉదయం 10:00 గంటల నుండి 12.30 వరకు, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు సెషన్‌లలో రెండు రోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో 25 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షకు 8,722 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలియజేశారు. పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకుగాను 25 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 25 మంది డిపార్ట్మెంట్ ఆఫీసర్లు,5 మంది రూట్ ఆఫీసర్లు, 5 జాయింట్ రూట్ ఆఫీసర్స్, 5 మంది ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, 26 అబ్జర్వర్స్,74 మంది ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లను నియమించినట్లు తెలిపారు. పరీక్ష పేపర్లు, ఓఎంఆర్ షీట్ లను పకడ్బందీగా,తగిన జాగ్రత్త చర్యల నడుమ తప్పనిసరిగా ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనాల్లో పరీక్ష కేంద్రాలకు తరలించాలని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సమ యానుకూలంగా వ్యవహరించాలన్నారు. ప్రతి అధికారికి ఐడీ కార్డు ఉండాలి,ఐడీ కార్డ్ లేని వ్యక్తులను పరీక్షా కేంద్రంలో అనుమతించరాదని అన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యుత్, టాయిలెట్స్, తాగునీరు, తదితర మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత నిర్వాహకులకు సూచించారు. పరీక్షలు జరిగే సమయాల్లో అభ్యర్థుల సౌకర్యార్థం బస్సులను నడిపించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించిన తర్వాతనే కేంద్రంలోకి అనుమతించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఎ.ఆర్ డి.ఎస్పీ టి.నరేందర్ రావు, రీజినల్ కో-ఆర్డినేటర్ రామ్మోహన్, చీఫ్ సూపరింటెండెంట్లు, నోడల్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసర్లు, పాల్గొన్నారు.

## శ్రీ విద్యాదీశ తీర్థ స్వామిచే మూలరాముల పూజలు



**మల్దకల్ డిసెంబర్ 12, (జనంసాక్షి) :** ఉడిపి ఫలమారు మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యాదీశతీర్థ స్వాముల వారిచే శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ మూలరాముల పూజలు గురువారం ఘనంగా నిర్వహించి దశ విదహారతులు సమర్పించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికత కలిగి ఉండాలన్నారు. ఆదిశిలపై వెలసిన శ్రీ తిమ్మప్ప స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలని ప్రార్థించారు. అనంతరం శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో మంగళహారతులు సమర్పించారు. అనంతరం ప్రహ్లోద రావు తండ్రి స్మారకార్థం కావేరమ్మ సేతు రామారావు పేరున పద్మావతి ప్రహల్లాద రావు సొంత స్థలం వేద పాఠశాల భవనం దాదాపు నాలుగు కోట్ల విలువగల భూమికి సంబంధించిన రిజిస్ట్రేషన్ కాగితాలు తాళం స్వామీజీకి అందజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లోదరావు, ఈఒ.సత్యచంద్రారెడ్డి మధుసూదనాచారి, రమేష్, రవి, మద్వేష్, పట్వారి అరవిందరావు, మధుసూదన్ రెడ్డి, గడ్డం కృష్ణారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, చంద్రశేఖర రావు, బాబురావు, వెంకోబారావు కైలాసరావు తదితరులు పాల్గొన్నారు.

## హనుమత్ వాహనంచే బోడి ప్రభ ఊరేగింపు



**మల్దకల్ డిసెంబర్ 12, (జనంసాక్షి) :** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో గురువారం శ్రీవారి ఉత్సవ విగ్రహాలతో హనుమత్ వాహనముచే బోడి ప్రభలో వుంచి మాడవీధుల గుండా వాల్మీకి పూజారులు, అర్చకులు ఊరేగింపు నిర్వహించారు. దశమి కట్ట దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉదయం పంచామృతాభిషేకం, పూజలు నిర్వహించారు. దేవాలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లోద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. సాయంత్రం శ్రీ గిరిశాచల యోగేశ్వర ట్రస్ట్ ఆధ్వర్యంలో కళాకారులు రామలింగయ్య, రాఘవేంద్ర చారి తదితరులు లలిత సంగీత కళ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## నిబంధనలు బేఖాతరులి



**మక్తల్ డిసెంబర్ 12 (జనంసాక్షి) :** నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో జరగబోతున్న పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల విషయమై 15 రోజుల క్రితం జరిగిన సమీక్ష సమావేశంలో దేవాలయం వైపు ఎవరు కూడా ఏ రకమైన ఫ్లెక్సీలు కట్టరాదని తీర్మానం చేశారు. అయితే తీర్మానానికి ముందు కట్టిన ఒక ఫ్లెక్సీని ఆలయ అధికారులు ఇప్పటికీ తొలగించలేదు. ఈ విషయమై ఆలయ అధికారులను వివరణ కోరగా ఇదిగో తీస్తున్నాం అదిగో తీస్తున్నామంటూ చెబుతున్నారు తప్ప నిబంధనలు పాటించడం లేదు.

## నేడు మక్తల్‌కు ఫుడ్ కమిషన్ చైర్మన్ రాక

**మఖ్తల్ డిసెంబర్ 12 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి, కమిషన్ సభ్యుల బృందం నారాయణపేట జిల్లాలోని మక్తల్ మండలంలో ఈ నెల 13 వ తేదీన పర్యటించనున్నారు. జాతీయ ఆహార భద్రత చట్టం 2013 అమలు తీరును క్షేత్ర స్థాయిలో కమిషన్ బృందం పర్యవేక్షించనుంది. అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజనాన్ని, అంగన్వాడి కేంద్రాలను, రేషన్ షాపులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కమిషన్ సభ్యులు పరిశీలించనున్నారు.

## రేపటి నుంచి రాజమూర్ ఆంజనేయ స్వామి ఉత్సవాలు

- 16వ తేదీ ఉదయం రథోత్సవం.



**మఖ్తల్ డిసెంబర్ 12 (జనంసాక్షి) :** మఖ్తల్ మండలంలోని ఉప్పర్ పల్లి గ్రామంలో వెలిసిన రాజమూర్ ఆంజనేయ స్వామి జాతర ఉత్సవాలు రేపటి నుంచి ప్రారంభం కానున్నట్లు అర్చకులు శ్యాంసుందర్ జోషి, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 14వ తేదీ పల్లకీసేవ, గంగాజల స్నానం, 15వ తేదీ ఆదివారం సాయంత్రం ప్రభోత్సవం, 16వ తేదీ సోమవారం తెల్లవారుజామున 5 గంటలకు రథోత్సవం జరగనుంది. అదేరోజు సాయంత్రం పాల ఉట్లు ఉంటాయని, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## పిఆర్‌టియు టీఎస్ జిల్లా మహిళా ప్రతినిధిగా ప్రమోదిని

**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 12 (జనం సాక్షి):** పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా మహిళా ప్రతినిధిగా ప్రమోద్ని ఎంపికయ్యారు. పి ఆర్ టి యు సంఘంలో మనోహరాబాద్ మండల ప్రధాన కార్యదర్శిగా గత రెండు దశాబ్దాలుగా సంఘంలో వివిధ పదవులు నిర్వహించి సంఘ పటిష్టతకు ఎనలేని కృషి చేస్తున్న ప్రమోదిని జిల్లా మహిళా విభాగం ప్రతినిధిగా ఎంపికైనట్లు



జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుంకరి కృష్ణ, సామ్యానాయక్ ప్రకటించారు. మహిళా విభాగం ప్రతినిధిగా నియామకమైన ప్రమోదిని మాట్లాడుతూ జిల్లా శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో సంఘపటిష్టతకు మహిళల ప్రాతినిధ్యానికి కృషి చేస్తానని త్వరలోనే మా సంఘం ద్వారా ఉమ్మడి సర్వీసు సాధిస్తామని తెలిపారు.

## పోటా పోటీగా మండల స్థాయి క్రీడా పోటీలు



**మొగుడంపల్లి,డిసెంబర్ 12 (జనంసాక్షి):** తెలంగాణ విజయోత్సవ సంబరాలో భాగంగా మండల స్థాయిలో నిర్వహించిన సీఎం క్రీడా పోటీలు హురా హురిగా జరిగాయి. మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మొగుడంపల్లి ఉన్నత పాఠశాలలో పోటీలు నిర్వహిం చారు. అదేవిధంగా గ్రామస్థాయిలో పోటీలు నిర్వహిం చారు. కబడ్డీ, కొక్కో, పరుగు పందెం, వాలీబాల్, చెస్ తదితర పోటీ క్రీడా పోటీలు నిర్వహించారు. మొగుడంపల్లి,ధనశ్రీ ఉన్నత పాఠ శాలకు చెందిన విద్యార్థులు గురువారం నేడు కబడ్డీ పోటీల్లో ధనశ్రీ విద్యార్థులు సత్తా చాటారు .ప్రథమ బహుమతి పొందారు, ఈ కార్య క్రమంలో ప్రథమ బహుమతిని మండల స్పెషల్ ఆఫీసర్ చేతుల మీదుగా తీసుకున్నారు.ఎంపీడీవో మహేష్, ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు, పిటి మహేష్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, పంచా యతీ కార్యదర్శులు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలు నిర్వహించిన ఎస్సై నరేష్



**ఝరాసంగం, డిసెంబర్ 12(జనంసాక్షి):** ఝరాసంగం జహీరాబాద్ ప్రధాన రహదారి మల్లన్న గట్టు కమాన్ వద్ద ఎస్ఐ నరేష్ వాహనాల తనిఖీలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడిపినందున ఒకరికి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు విధించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్,కారు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. వాహనాలకు సంబంధించిన ధ్రువ పత్రాలు వెంట తీసుకోవాలని, ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయనవెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# నేటి నుంచి పడమటి అంజన్న బ్రహ్మోత్సవాలు

- ఈనెల 15 న రథోత్సవం, 16 న పాలఉట్లు
- గతంలో ఎన్నడూ లేని రీతిలో స్వాగత తోరణాలు...
- జిల్లాలోనే అతిపెద్ద జాతరగా కీర్తి....

**మక్తల్ డిసెంబర్ 12 (జనంసాక్షి) :** పట్టణ కేంద్రంలో వెలసిన శనిదోష, అపమృత్యు దోష పరిహారకుడు, జాంబవంతుల వారిచే ప్రతిష్టిం చబడిన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మో త్సవాలు నేటి నుంచి ప్రారంభమై ఈనెల 19 వరకు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. 13న అంకు రార్పణము, ధ్వజారోహణం, అలంకరోత్సవం, 14 న పవమాన హోమం, నెమలి వాహన సేవ, ప్రభోత్సవము, 15న పల్లకి సేవ, రథోత్సవం, 16న హంస వాన సేవ, పాల ఉట్లు, 17న చక్ర తీర్థ స్నానం, అశ్వవాహన సేవ, 18న ఉష్ట్ర వాహన సేవ, 19న కల్పవృక్ష వాహన సేవ కార్యక్రమాలు జరగనున్నాయి. పడమటి ఆంజనే యస్వామి, భక్తితో కొలిచే భక్తులకు కొంగు బంగారమై బాసిల్లుతున్నారు. స్వయంగా జంభా వంతుల వారి స్వామి వారిని ప్రతిర్శించారని ఆలయ చరిత్ర ద్వారా తెలుస్తుంది. పశ్చిమముఖ భంగిమలు స్వామి వారి విగ్రహం ఉండడం వల్ల శ్రీ పడమటి ఆంజనేయస్వామిగా భక్తులు పిలుస్తుంటారు. స్వామివారిని కొలిచే భక్తులకు కొంగు బంగారం బాధిత తున్నారు.

**జాంబవంతునిచే విగ్రహ ప్రతిష్ఠాపనలి**

ఉమ్మడి పాలమూరు జిల్లా కేంద్రానికి 60 కిలోమీటర్ల దూరంలో కర్ణాటకలోని రాయచూరు 40 కిలోమీటర్ల దూరంలో మక్తల్ పట్టణంలోని ప్రధాన రహదారి 167 జాతీయ రహదారి పక్కన వెలిసిన శ్రీ పడమటి ఆంజనేయస్వామి వారి సాక్షాత్తు జాంబవంతుల వారే ప్రతిష్టించినట్లు పురాణాలు ద్వారా తెలుస్తుంది స్వామివారిని జాంబవంతుల వారు పశ్చిమ ముఖ భంగిమలో ప్రతిష్టించడం వల్ల స్వామివారిని శ్రీ పడమటి ఆంజనేయస్వామి గా వ్యవహరిస్తున్నట్లు ఆలయ చరిత్ర ద్వారా తెలుస్తున్నది. అంతేకాకుండా స్వామివారి విగ్రహం ఒకవైపుకు ఒరిగినట్లు (వంగి) కనిపిస్తుంది. పూర్వం స్వామి వారిని సేవించే అర్చకుడు పొట్టిగా ఉండడంవల్ల పూజాదికాలు నైవేద్యం సమర్పించడం కష్టంగా ఉండేదట అప్పుడు ఆ అర్చకుడు నిష్టతో ప్రార్థించి ఒక వైపుకు ఒరిగితే తప్ప నైవేద్యం



పెట్టలేనని ప్రార్థించగా అప్పుడు స్వామి వారు ఒకవైపునకు పడమట దిక్కునకు ఒరిగినట్లు ప్రతీతి. అంతేకాకుండా సీతాదేవి అన్వేషణలో రాముని ఉంగరాన్ని తీసుకు వెళుతున్న భంగిమలో ఉండటాన్ని భక్తుల ప్రగాఢ నమ్మకం.

**నేలపై ఎలాంటి ఆధారం లేకుండా మూలవిరాట్ ప్రతిమలి**

ఇక్కడ వెలిసిన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి వారి భారీ విగ్రహము భూమి పై ఎలాంటి ఆధారం లేకుండా నిల్చుని ఉండటం విశేషం సుమారు పది అడుగుల పైనే ఉన్న స్వామివారి విగ్రహం ఎలాంటి ఆధారం లేకుండా ప్రవర్తించడం సాధ్యం కాదు కానీ ఇక్కడ స్వామివారి విగ్రహం ఇప్పటికి ఎలాంటి ఆధారం లేకుండా ఉందంటే నమ్మశక్యం కాదు గర్భ ఆలయంలో ఉన్న స్వామివారి విగ్రహానికి భూమికి మధ్య సన్నటి కట్టెపుల్ల ఆడించిన అటు ఇటు జరుగుతుంది దీంతో ఈ విగ్రహం ఎలాంటి ఆధారం లేకుండా ఉందన్న సత్యం అందరికీ అర్థమవుతుందని అర్చకులు పేర్కొంటున్నారు.

# పవిత్ర మృతికి కారణమైన నిందితుని కఠినంగా శిక్షించాలి

**మల్దకల్ డిసెంబర్ 12 (జనంసాక్షి) :** మండల పరిధిలోని మద్దెలబండ గ్రామానికి చెందిన పవిత్రగత మూడు రోజుల క్రితం ఉరి వేసుకొని మృతి చెందింది. సమాచారం తెలుసుకుని గురువారం బిఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హనుమంతునాయుడు వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోయాయని బాసు హనుమంతునాయుడు అన్నారు.రాష్ట్రంలో మహిళలపై ఇన్ని ఘోరాలు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం ఏమిటని ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి పాలనలో మహిళలపై



దాడులు,అత్యాచారాలు పెరిగిపోయాయన్నారు.శాంతి భద్రతల విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.పవిత్ర మృతికి కారణమైన నిందితుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా నిందితులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మోనేష్,శేఖర్ నాయుడు,నూర్ పాషా, రాజు నాయుడు, తిరుమలేష్, సామేలు, రాముడు, హనుమన్న, ఆంజనేయులు, రాజు, కృష్ణ, వెంకటేష్, రాముడు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ తో బాధిత కుటుంబాలకు లబ్ధి

**శివ్వంపేట డిసెంబర్ 12 (జనంసాక్షి) :** వివిధ కారణాలతో కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నా అభాగ్యులను ఆదుకోవడంలో ముఖ్యమంత్రి సహాయనిధి కీలక పాత్ర పోషిస్తుందని పెంజర్ల నరసింహ యాదవ్ అన్నారు. మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన మస్కూరి శంకర్ మూడు నెలల కిందట జరిగిన ప్రమాదం లో తీవ్రంగా గాయపడి నగరంలోని కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందాడు. ఇదే సమయంలో బాధితుడు తన వైద్య ఖర్చులకోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నాడు. అయితే నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి సహకారంతో బాధితుడు శంకర్ కు ప్రభుత్వం నుంచి ఇటీవల 45 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు మంజూరు అయింది. ఈ చెక్కును గురువారం గ్రామానికి చెందిన నాయకుడు పెంజర్ల నరసింహ యాదవ్ బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిరాశ్రయులైన బాధిత కుటుంబాలకు పెద్ద ఎత్తున లబ్ధి పొందుతున్నారని ఆయన అన్నారు.

# సీఎం కప్ మండల స్థాయి క్రీడ విజేతలకు బహుమతులు ప్రధానం



**నంగునూరు డిసెంబర్ 12 (జనంసాక్షి) :** సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నటువంటి సీఎం కప్ 2024 కబడ్డీ ఖోఖో వాలీబాల్ ఆట పోటీలను ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో తాసిల్దార్ సరిత ఎంపీడీవో లక్ష్మప్ప, ఎంపిఓ. సత్యనారాయణ, కార్యదర్శి చంద్రకళ కళాశాల ఇంచార్జ్ జ్యోతి ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు శివప్రసాద్ సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం క్రీడలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి స్వతహాగా క్రీడా ప్రేమికుడు, క్రీడాకారుడని చెప్పారు. సీఎం రేవంత్ క్రీడలకు కనీవినీ ఎరుగని స్థాయిలో నిధులు కేటాయించారని తెలిపారు. మట్టిలో మాణిక్యాలను వెతికి తీయడమే ప్రభుత్వం ధ్యేయమన్నారు. ఆటల పోటీలను విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన అధికారులకు అభినందనలు చెప్పారు. క్రీడాకారులు జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో రాణించాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లు, క్రీడాకారులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల బృందం విద్యార్థులు యువత ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# జిల్లా రాష్ట్ర స్థాయిలో రాణించాలి

- బిఎంపీడీవో రహ్మతుద్దీన్
- ఘనంగా సీఎం కప్ మండల స్థాయి క్రీడలు

**మాగనూర్ డిసెంబర్ 12 (జనంసాక్షి):** మండల స్థాయిలో విజయం సాధించిన క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని మాగనూర్ ఎంపీడీఓ రహ్మతుద్దీన్, తహశీల్దార్ సురేష్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాగనూరులో మండల సాయి క్రీడలు ఘనంగా ముగిశాయి. మండలంలోని యువతీ యువకులకు కబడ్డీ కోకో వాలీబాల్ క్రీడలు నిర్వహించారు. గెలుపొందిన క్రీడాకారులకు మాజీ సర్పంచ్ ఆనంద్ గౌడ్ బహుమ తులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అనిల్ గౌడ్, జీహెచ్ యమ్ మురళీధర్ రెడ్డి, నాయకులు వాకిటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రాజు, నియోజకవర్గ



యూత్ కాంగ్రెస్ తాలూకా అధ్యక్షులు వేణు గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దండు ఆనంద్, సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలం, వాకిటి అచ్యుత్ కాంగ్రెస్ నాయకులు పిడిలు పిటిలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

- డీఈవో రమేష్ కుమార్



**చారకొండ, డిసెంబరు 12 (జనంసాక్షి):** విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని డీఈవో రమేష్ కుమార్ అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా సీఎం 1 కప్ తెలంగాణ మండల స్థాయి క్రీడా పోటీలను మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో గురువారం డీఈవో రమేష్ కుమార్, తహసీల్దార్ సునిత, ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్, ఎంఈవో ఝాన్సీరాణిలు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులు క్రీడల్లో పాల్గొని జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు పొందాలని అన్నారు. క్రీడల వల్ల స్నేహభావంతో పాటు మానసిక ఉల్లాసం, శారీర దృఢత్వం పెంపొందుతాయని అన్నారు. మండల స్థాయి క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు ఈనెల 16న జరిగే జిల్లా స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని ఎంపీడీవో ఇసాక్ హుసేన్ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల జీహెచ్ఎం భగవాన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, జూపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల పీడీ వరలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ప్రసిడెంట్ గణేష్ గౌడ్, టీడీపీ మండల అధ్యక్షుడు సందూరి శ్రీనివాసులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చారకొండలో ఉపాధి హామీ టిఏ రిమాండ్‌కు తరలింపు



**చారకొండ, డిసెంబర్ 12 (జనంసాక్షి):** చారకొండ మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో టిఏగా విధులు నిర్వహించిన సంపత్ కుమార్ గురువారం రిమాండ్‌కు తర లించినట్లు ఎస్సై శంషుద్దీన్ పేర్కొన్నారు. చారకొండ లో ఉపాధి హామీ లో టి ఏ గా విధులు నిర్వహించిన సంపత్ 18-12-2020 కంటే ముందు ఉపాధి హామీ పనుల్లో రూ.6,50,902 అక్రమాలకు పాలడి నట్లు 11-4- 2023లో ఎంపీడీవో ఫిర్యాదు చేశారు. దీంతో అప్పటినుంచి సంపత్ తప్పించుకొని తిరుగు తున్నాడు. అతనిని నమ్మదగ్గ సమాచారంతో అదుపులోకి తీసుకొని గురువారం కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు ఎస్సై వివరించారు.

# ఫుట్పాత్ వ్యాపారులకు
## మున్సిపల్ కమిషనర్,ఎస్సై

**పెబ్బేరు డిసెంబర్ 12 (జనంసాక్షి) :** పెబ్బేరు పురపాలక పరిధిలోని ఫుట్పాత్ వ్యాపారాలు తమ వ్యాపారాన్ని రోడ్డుపై నిర్వహిస్తున్నారని ఫిర్యాదులు అందాయి. దీంతో మున్సిపల్ కమిషనర్ గణేష్ బాబు, ఎస్సై హరిప్రసాద్ రెడ్డి గురువారం వ్యాపారాలకు పరిమితి దాటుతున్నారని హెచ్చరించారు. ఇప్పటికే ఇరుకు రోడ్లు కావడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, చెలిమిళ్ళ రోడ్డు, వనపర్తి రోడ్డు, ప్రధాన రహదారిపై ఇరువైపుల వ్యాపారాలు పరిమితులు దాటుతున్నారని గ్రహించారు. ఇకముందు పరిధి దాటితే చర్యలు ఉంటాయని, అవసరమైతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.



ఉపాధి నిమిత్తం వ్యాపారం నిర్వహించుకోవాలని, అంతేకానీ రోడ్లపై వ్యాపారం నిర్వహించడం ప్రమాదాలకు కారణాలు అవుతున్నాయని ఇదే చివరి హెచ్చరిక అని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పోలీస్ సిబ్బంది వ్యాపారస్తు తదితరులు పాల్గొన్నారు.

# దప్పు కళాకారుడు

- మొగులయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి



**ఖిల్లా ఘనపురం 12 డిసెంబర్ (జనంసాక్షి) :** ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని ఆగారం గ్రామంలో దప్పు కళాకారుడు మొగు లయ్య(70) అనారోగ్యంతో గురు వారం ఉదయం మరణించడం జరి గింది. ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా ఎన్నో కళారంగాల లో పాల్గొని దప్పు కళాకారులకు ఆదర్శంగా నిలిచారని దప్పు కళాకారుల సంగం అధ్యక్షుడు మొల్గర కుర్మయ్య అన్నారు అనంతరం మాట్లాడుతూ,మొగులయ్యా కు భార్య లక్ష్మమ్మ, ఇద్దరు కుమారుకు ఉన్నారని వారి కుటుంబానికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని అన్నారు, మిద్దె ఆంజనేయులు, పి.లక్ష్మణ్, కొండయ్య, కుర్మయ్య, గడ్డం రాజు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

# రోడ్డు నిర్మాణం చేపట్టాలని బిఆర్ఎస్ ధర్నా



**పెబ్బేరు డిసెంబర్ 12 (జనంసాక్షి) :** పెబ్బేర్ పట్టణ పరిధిలోని వనపర్తి రోడ్డు నిర్మాణం చేపట్టాలని టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ కరుణ శ్రీ సాయినాథ్, వైస్ చైర్మన్ కర్రెస్వామి, పట్టణ అధ్యక్షులు దిలీప్ రెడ్డి, మండల అధ్యక్షులు వనం రాములు తదితరుల సమక్షంలో ధర్నా నిర్వహించారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో నిధులు విడుదలైనప్పటికీ, నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. లోడికి ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం చేపట్టల్సిన ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అలసత్వం వహిస్తున్నారని విమర్శించారు. అనంతరం ఎస్సై హరిప్రసాద్ రెడ్డి ధర్నాను విరమించాలని కోరినప్పటికీ నినాదాలు పెద్ద ఎత్తున చేయడంతో వారిని పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు పెద్దింటి వెంకటేష్ వడ్డే రమేష్, మధు, సిద్ధి రాములు ,వసంత్, తదితరులు పాల్గొన్నారు

# సీఎం కప్పు విజేతలకు బహుమతులు అందజేత



**జిన్నారం డిసెంబర్ 12 (జనంసాక్షి):** గుమ్మడిదల మండల స్థాయి సి.ఎం కప్-2024లో పాల్గొని విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. గురువారం అన్నారం గ్రామపంచాయితీ అనోరా పరిశ్రమ క్రీడా మైదానంలో మండల అభివృద్ధి విస్తరణ అధికారి ఉమాదేవి ఆధ్వర్యంలో క్రీడాకారులకు సర్టిఫికెట్లు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి, మండల ఎంపీడీవో కార్యాలయ సూపరిడెంట్ సుభాష్, పంచాయతీ కార్యదర్శి సంగీత నాయక్, గుమ్మడిదల మండలం బిజెపి పార్టీ అధ్యక్షులు పలుగు గోవర్ధన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగ్ రావు, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిన్నారం మండల యువ నాయకులు ప్రతాప్ రెడ్డి,మాజీ సర్పంచ్ జయశంకర్ గౌడ్, పంచాయతీ మాజీ సభ్యులు కావలి ఐలేష్, కాంగ్రెస్ యువ నాయకులు సాయికుమార్, గ్రామపంచాయతీ కారోబార్ సాయికుమార్, పంచాయతీ సిబ్బంది కొమ్ము మహేష్, మస్కూరిపాండు, భీమ గౌడ్ విద్యార్థి,విద్యార్థినులు విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.

# సీఎం కప్ విజేతలకు సర్టిఫికెట్ల పంపిణీ



**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 12(జనంసాక్షి) :** ప్రజాపాలన సిఎం కప్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కోహిర్ మండలం జూనియర్ కళాశాల మైదానంలో సిఎం కప్ క్రీడలు పోటీలు నిర్వహించారు. ఖోఖోలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కావేలీ విద్యార్థులు బాలికల విభాగంలో సునీత ప్రథమ స్థానంలో నిలిచారు. బాలికల రన్నింగ్ సీనియర్‌లో షఫియా బేగం ప్రథమ స్థానం, బాలికల జూనియర్‌లో షామాబేగం ప్రథమ స్థానం, బాలికల సబ్ జూనియర్‌లో ఫరియా బేగం ప్రథమ స్థానం సాధించారు. బాలుర జూనియర్ విభాగంలో యాసిర్ అలీ ప్రథమ స్థానంలో నిలిచాడు. ఖో ఖోలో బాలురు జూనియర్‌లో రవి ద్వితీయ స్థానం సాధించారు. కార్యక్రమంలో పీఈటీ సురేఖ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్ భారతి, ప్రధానోపాధ్యాయురాలు ఎలిజబెత్ రాణి, ఉపాధ్యాయులు రజియుద్దీన్, రాకేష్, మహమ్మద్ ఇలియాస్ అహ్మద్, అబ్దుల్ హాయి, ఉజ్వల, అశోక్. హాజీరా బేగం, మమత, సంగీత పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో కొంగోడు అభివృద్ధి



- సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 12 (జనంసాక్షి):** ఎమ్మెల్యే సునీత రెడ్డి సహకారంతో కొంగోడు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరచుకుంటామని బిఆర్ఎస్ పార్టీ నాయకులు వేమారెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, గొల్ల శ్రీనివాస్ అన్నారు. కొల్చారం మండలం కొంగోడు గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ. నాలుగు లక్షలతో సిసి రోడ్డు పనులు, మండల పరిషత్ నుంచి రూ. మూడు లక్షలతో మురికి కాలువల నిర్మాణానికి గురువారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, గోపాల్, సాలె లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ప్రోత్సాహం



- ఎంపీడీవో కృష్ణవేణి

**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 12 (జనంసాక్షి):** గ్రామీణ ప్రాంత క్రీడాకారులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మండల స్థాయిలో సీఎం క్రీడా పోటీలు నిర్వహిస్తుందని కొల్చారం ఎంపీడీవో కృష్ణవేణి అన్నారు. మండల స్థాయి సీఎం క్రీడా పోటీల్లో గురువారం వాలీబాల్ పోటీలు నిర్వహించారు. కొల్చారం జట్టు విన్నర్ జట్టుగా, రాంపూర్ జట్టు రన్నర్ జట్టుగా మిగిలారు. శుక్రవారం సీఎం కప్ క్రీడా పోటీలు ముగింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు శ్రీధర్ రెడ్డి, ప్రతాప్‌సింగ్, పంచాయతీ కార్యదర్శి అంజయ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఆలయ వార్షికోత్సవం



**పాపన్నపేట, డిసెంబర్ 12 (జనంసాక్షి):** పాపన్నపేట అయ్యప్ప ఆలయ ప్రాంగణంలో గురువారం అధ్యాత్మిక వాతావరణం నెలకొంది. జెండా కృష్ణ గురుస్వామి, అర్చకులు దింగంబర శర్మ,నవీన్ శర్మ ఆధ్వర్యంలో గణపతి హెూమం, పుణ్యవచనం ప్రత్యేక పూజలు చేశారు. వినేష్ గౌడ్, వర్ధన్ గౌడ్ స్వాములు అయ్యప్ప మహా పడిపూజ నిర్వహించారు.ఆలయ నాల్గవ వార్షికోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.అయ్యప్ప నామస్మరణతో సన్నిధాన ప్రాంగణం సందడి నెలకొంది. మల్లంపేటకి చెందిన కీ.శే.కొమ్మ రమేష్ సోదరుడు కొత్త విశాంత్ అన్నదాతగా సహకరించారు. టెంట్ హౌస్ దాతగా కందిపల్లి అశోక్ కన్నె స్వామి సహకరించారు. ఇందులో భాగంగా సన్నిధానం స్వాములు సంగమేశ్వర్ గురు స్వామి,సుంకరి కృష్ణస్వామి, రాజు స్వామి,రాజాగౌడ్, రాంచందర్, గణేష్, శ్రీరాం దుర్గయ్య స్వాములు, పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## కారు ఢీకొట్టి దంపతులు మృతి



**కల్హేర్, డిసెంబర్ 12 (జనంసాక్షి):** కల్హేర్ మండలం కిష్టాపూర్ మెట్టుకుంట తండా వద్ద కల్హేర్ మండలానికి చెందిన మహీంద్రా కారు ఢీకొన్న ఘటనలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరు దంపతులు మృతి చెందారు. కామారెడ్డి జిల్లా నిజాం సాగర్ మల్లూరు తండావాసులుగా వారిని గుర్తించారు. కల్హేర్ వైపు నుండి నారాయణఖేడ్‌వైపు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. తీవ్ర గాయాల్కె విస్లావత్ సంగ్య నాయక్ (50), భార్య సంఫ్నీభాయ్ (45) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సంఘటనా స్థలానికి చేరుకున్న కల్హేర్ పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

## జర్నలిస్టులపై దాడి చేసిన మోహన్ బాబు పై చర్య తీసుకోవాలి

- పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన మండల జర్నలిస్టులు



**ఉర్కొండ డిసెంబర్ 12 (జనంసాక్షి):** సినీ నటుడు మోహన్ బాబు ఇంట్లో గొడవల కారణంగా మంచు మనోజ్ తో పాటు కవరేజ్ కి వెళ్ళిన జర్నలిస్టులను దురుసుగా ప్రవర్తించడమే కాకుండా జర్నలి స్టులపై దాడి చేసిన సినీ నటుడు మోహన్ బాబు పై చర్య తీసుకోవా లని మండల జర్నలిస్టులు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో సినీ నటుడు మోహన్ బాబు చర్య తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. కార్య క్రమంలో అమీర్, జంగయ్య, యూసుఫ్, ఇబ్రాహీం, జహంగీర్ పాష తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య
- రాయికోడు లో ముగిసిన సీఎం కప్ క్రీడ పోటీలు



**రాయికోడు డిసెంబర్ 12 (జనంసాక్షి):** మానసిక ఉల్లాసానికి శారీర దారుఢ్యానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య విద్యార్థులకు పిలుపునిచ్చారు. గత మూడు రోజుల నుండి మండల కేంద్రమైన రాయికోడ్ లో రాధాకృష్ణ మెమోరియల్ పాఠశాలలో జరిగిన సీఎం కప్ క్రీడా పోటీలు గురువారం తో ముగించారు. ఈ సందర్భంగా క్రీడలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఆయన డిసిఎంఎస్ మాజీ చైర్మన్ సిద్ధన్న పాటిల్, మండల స్పెషల్ ఆఫీసర్ జగదీష్, ఎంపీడీవో షరీఫ్ లతో కలిసి బహుమతుల ప్రధానోత్సవం గావించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ క్రీడల వల్ల విద్యార్థిని విద్యార్థులు అనారోగ్యం పారిన పడకుండా ఆరోగ్యవంతంగా ఉండగలుగు తారన్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ కె పాండుకు శాలువా పూలమాలతో సన్మానించి మండల పరిషత్ తరపున జ్ఞాపికను అందజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్, ఎస్సై నారాయణ, కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, మాజీ అధ్యక్షులు బసవ రాజ్ పటేల్, మార్గెట్ కమిటీ మాజీ చైర్మన్ లు కేదార్నాథ్ పటేల్, యేసయ్య, నాయకులు కృష్ణ చరణ్, బాసిత్ పటేల్, పలువురు ప్రజాప్రతినిదులు పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## "శ్రీ జనమంచి గౌరీ శంకర్ జీ" యువ పురస్కార్ కొరకు దరఖాస్తుల స్వీకరణ

- ఏబీవీపీ పాలమూరు విభాగ్ కన్వీనర్ నరేష్ తేజ



**మహబూబ్ నగర్ బ్యూరో (జనంసాక్షి):** సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న 40 సంవత్సరాల లోపు వయస్సు గల వ్యక్తులు, ఆయా సంస్థల ప్రతినిధులు, శ్రీ జనమంచి గౌరీజీ యువ పురస్కార్ ఎంపిక ప్రక్రియకు దరఖాస్తు చేసుకోవాలని ఏబీవీపీ పాలమూరు విభాగ్ కన్వీనర్ నరేష్ తేజ తెలిపారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 43 వ రాష్ట్ర మహాసభలు ఈనెల 23 నుంచి 25 వ తేదీ వరకు సిద్దిపేట్ లో జరగనున్నాయని, ఏబీవీపీ విద్యార్థి సంస్థ 75 సంవత్సరాల ప్రస్థానంలో రాజకీయ పార్టీలకు అతీతంగా, జాతీయ భావ సిద్ధాంతంతో విద్యార్థి యువతలో జాతీయ భావాన్ని పెంపొందిస్తూ విద్యారంగ సమస్యలు, సమాజంలోని అనేక సమస్యల పైన అనునిత్యం పోరాడుతూ పేద విద్యార్థులకు అండగా నిలుస్తూ జాతీయ పునర్ నిర్మాణం వైపు అడుగు వేస్తున్న సంస్థ ఏబీవీపీ అని ఆయన అన్నారు. విద్యార్థి పరిషత్ లో ఒక కుటుంబం అనే భావనతో పనిచేయడం జరుగుతుందని, విద్యార్థి పరిషత్ లో దేశవ్యాప్తంగా వందలాదిమంది తమ వ్యక్తిగత జీవితాలను, కుటుంబాలను వదిలి ముందు నా దేశం తర్వాతే నేను అనే భావంతో తమ జీవితకాలమంతా పూర్తి సమయ కార్యకర్తలుగా భరతమాత సేవలో కొనసాగుతున్నారని, అలాంటి వారిలో ఒక మహానుభావులు శ్రీ జనమంచి గౌరీ శంకర్ జీ అని ఆయన అన్నారు. దాదాపు విద్యార్థి పరిషత్ లో 35 సంవత్సరాలు పూర్తి సమయ కార్యకర్తగా పనిచేస్తూ విద్యార్థి పరిషత్ అంటే కేవలం ఉద్యమాలకే పరిమితం కాదు సేవా కార్యక్రమాలు కూడా చేయగలదని వారు పనిచేస్తున్నటువంటి తరుణంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి సేవా గుణాన్ని ప్రేరేపించే గొప్ప సంస్థగా నిరూపించిన వ్యక్తి గౌరీ శంకర్ జీ అని, ఆయన విద్యార్థి పరిషత్ లో ఒక కార్యకర్త స్థాయి నుంచి అఖిలభారత సహ సంఘటన మంత్రి స్థాయికి ఎదిగి ఎంతోమందికి ఆదర్శప్రాయులయ్యారని అన్నారు. గౌరీ శంకర్ జీ 2001 జులై 17న బెంగళూరులోని ప్రశాంతి కుటీర్ లో పరమపదించాలని, వారి సేవా భావానికి స్ఫూర్తిగా సమాజంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి యువతను ప్రోత్సహించాలనే ఆలోచనతో "శ్రీ జనమంచి గౌరీ శంకర్ జీ యువ పురస్కార్" అవార్డు ప్రధానం చేయడం జరుగుతుందని, ఈ అవార్డును ఏబీవీపీ ప్రతి సంవత్సరం నిర్వహించే రాష్ట్ర మహాసభల్లో దరఖాస్తు చేసుకున్న వ్యక్తుల జాబితాను పరిశీలించి వారిలో ఒకరిని ఎంపిక చేసి వారికి ఏబీవీపీ రాష్ట్ర మహా సభలలో 50 వేల నగదు, జ్ఞాపిక తో సత్కరించడం జరుగుతుందన్నారు. కావున సేవ కార్యక్రమాలు చేస్తున్నటువంటి 40 సంవత్సరాల లోపు వయస్సు గల వ్యక్తులు, ఆయా సంస్థ ప్రతినిధులు గౌరీ శంకర్ జీ యువ పురస్కార్ కు పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు వివరాలను ఈ క్రింది మేల్‌కు పంపాలని, మరిన్ని వివరాలకు 9603839283 నంబర్ లో సంప్రదించాలని కోరారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో జిల్లా కలెక్టర్



**పాపన్నపేట,డిసెంబర్ 12 (జనంసాక్షి):** మండల పరిధి లోని యూసఫ్ పేట గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్వయంగా(ఫోటో) సంబంధిత వివ రాలు నమోదు చేశారు.సర్వేయర్లు యాప్ ద్వారా సర్వే నిర్వహిస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీ లించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. సర్వే పారదర్శకంగా నిర్వహించాలని యాప్ లో ఏమైనా సమస్యలు ఏర్పడినట్లైతే సంబంధిత ఈ డిస్టిక్ మేనేజర్ ను సంప్రదించి సమస్యలను నివృత్తి చేసుకొని, ఇందిరమ్మ కమిటీలకు సమాచారం అందించి సర్వే నిర్వహించాలన్నారు. జిల్లాలో సొంతింటి కల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుపేదల్లో ఆశలు చిగురిస్తున్నాయన్నారు. సర్వే నిర్వహణకు వచ్చిన సర్వేయర్లకు ప్రజలు సంబంధిత పత్రాలు అందించి సహకరించాలన్నారు. క్షేత్రస్థాయిలో అసలైన లబ్ధిదారులను గుర్తిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా పాపన్నపేట తాహసిల్దార్ సతీష్ కుమార్, ఆర్ఐ నాగరాజు, ఇంచార్జ్ ఎంపీఓ పరమేశ్వర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ చేసేది ఒకటి చెప్పేది ఒకటి

- జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి



**వనపర్తి టౌన్ డిసెంబర్ 12 (జనంసాక్షి):** రేవంత్ రెడ్డి ఓవైసీ ఫాతిమా కాలేజ్ ను కూలగొట్టి చూపాలని,కాంగ్రెస్ చేసేది ఒకటి చెప్పేది ఒకటి అని జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి విమర్శించారు.6 గ్యారంటీలకు ఆశపడి దిక్కుమొక్కు లేని నాయకులు ఎమ్మెల్యేలు అయ్యారని వారిలో వనపర్తి ఎమ్మెల్యే ఒకరని 2500కు నమ్మి ఓటేస్తే ,మహిళకు మోసం చేశాడని 4000 పెన్షన్ పేరుతో ముసలి వాళ్ళను చదువుకునే ఆడపిల్లలకు స్కూటీలు అని మోసం చేశారని, ఒకటి కాదు రెండు కాదు 66 అబద్ధాలు చెప్పి అందరిని మోసం చేశాడన్నారు. పాలమూరు రంగారెడ్డి సోమశిల నెట్టెంపాడు ఎత్తిపోతల పథకాల ఊసే లేదని ముఖ్యమంత్రి మంత్రులకు సంబరాలు చేసుకోవడానికి సిగ్గుపడాలని, ఆడపిల్ల పెళ్లికి లక్షతోపాటు బంగారం ఎక్కడ అని,బంగారు రాకపోవడంతో అమ్మాయిలను కాపురాలకు తీసుకెళ్లడం లేదని, హైడ్రా పేరిట, హంగామా తప్ప ఏమీ లేదని, పేదోళ్లకు ఇల్లు కూల్చాదానికి, హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇల్లే హైడ్రా పరిధిలో ఉందని ,రేవంత్ రెడ్డికి దమ్మ్ముంటే చెరువు మధ్యలో కట్టిన ఫాతిమా కాలేజీ ని కుల కొట్టాలని ఓవైసీ బ్రదర్స్ పేరు చెబితే రేవంత్ రెడ్డికి భయమెందుకని, విమర్శించారు.భారతదేశం నుండి విడిపోయిన నాడు బంగ్లాదేశ్ లో 13 శాతం మంది హిందువులు ఉంటే నేడు ఒక శాతానికి పడిపోయారని, చర్చిలకు మసీదులకు దర్గాలకు మొక్కే శాంతి కాముకులు హిందువులని కానీ నేడు బంగ్లాదేశ్లో రోజు వందలాదిమంది హిందువులను ఊచకోత కోస్తున్నారని దీనిపై సోనియా రాహుల్ మల్లికార్జున్ ఖర్గే ఏమి మాట్లాడారని, కేవలం ప్రశాంతంగా ఉన్న భారతదేశంలో ఏ విధంగా చిచ్చు పెట్టాలని ప్రయత్నం చేస్తున్నారని, ఆ ఆలోచనలతో 40 పార్టీల సమూహంతో కలిసి పోటీ చేసిన మహారాష్ట్రలో బిజెపి ర్యాలీలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోక్నాథ్ రెడ్డి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి శ్రీశైలం సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి మోర్చాల రాష్ట్ర నాయకులు చిత్తారి ప్రభాకర్ అలివేలమ్మ కదిరే మధు మంత్రి సుధీర్ మనకు పట్టణ అధ్యక్షులు బచ్చు రాము జిల్లా నాయకులు కుమారస్వామి సుమిత్రమ్మ వారణాసి కల్పన సీతారాములు వెంకటేశ్వర రెడ్డి భాశెట్టి శ్రీను పెద్దిరాజు బోయెల్ల రాము ముప్పూరి చెన్నయ్య మండల అధ్యక్షులు సంద వెంకటేష్ తిరుపతి రెడ్డి అజయ్ గౌడ్ కావలి తిరుపతయ్య కంచ ఆంజనేయులు నారాయణ సాగర్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# అరగంట ముందే రండి





అధికారులు (58), ఐదు రూట్లలో 05 లోకల్, జాయింట్ రూట్ అధికారులను నియమించినట్లు తెలిపారు. వంద శాతం బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు. పరీక్ష హాల్లో పరీక్ష ప్రారంభానికి ముందే ఓఎంఆర్ షీట్ పై ఇన్విజిలేటర్ లు పరీక్షార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఓఎంఆర్ షీట్ లో అత్యంత జాగ్రత్తగా అభ్యర్థులు వారి వివరాలను కేటాయించిన ఆయా బ్లాకుల్లో తప్పులు లేకుండా నమోదు చేసేలా చూడాలని తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. పరీక్ష కేంద్రాలను సంబంధిత అధికారులు సందర్శించి, మౌలిక వసతులను కల్పించాలని, నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని, ఆర్టీసీ బస్సులు సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ కిట్, సిబ్బంది అందుబాటులో ఉండాలని, పరీక్ష పేపర్లు, ఓఎంఆర్ షీట్ లను పకడ్బందీగా, తగిన జాగ్రత్త చర్యల నడుమ తప్పనిసరిగా ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనాల్లో పరీక్ష కేంద్రాలకు తరలించాలని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సమయానుకూలంగా వ్యవహరించాలన్నారు. ఇన్విజిలేటర్ లతో సమావేశాలను ఏర్పాటు చేయాలని, సెంటర్ లలో సీసీ కెమెరాల పని తీరును సరిచూసుకోవాలని, అభ్యర్థుల హాల్ టికెట్, గుర్తింపు పొందిన ప్రభుత్వ ఐడీ కార్డును సరిగా చూడాలని, నిర్దేశించిన రూట్ లలో మాత్రమే ప్రశ్న పత్రాలు, ఓఎంఆర్ పత్రాలను తీసుకొని వెళ్ళాలని, పోలీసు బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలని చీఫ్ సూపరింటెండెంట్ లు, ఫ్లయింగ్ స్క్వాడ్ లు, రూట్ అధికారులు, అబ్జర్వర్ లు, ఐడెంటిఫికేషన్ అధికారులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మహేందర్ మాట్లాడుతూ పరీక్ష సమయానికి బిఎన్ఎస్-160 (భారతీయ న్యాయ సమితి) సెక్షన్ అమల్లో ఉంటుందని, పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తామన్నారు.

**అభ్యర్థులకు జిల్లా అదనపు కలెక్టర్ కీలక సూచనలు**

అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్ సైట్ ద్వారా గ్రూప్-2 హాల్ టికెట్ లను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు.పరీక్షార్థులు హాల్ టికెట్ ను ఏ4 సైజ్ పేపర్ లో కలర్ ప్రింట్ తీసుకోవాలని సూచించారు. హాల్ టికెట్ పై అభ్యర్థులు తమ తాజా పాస్ పోర్టు ఫోటోను అతికించాలన్నారు. డౌన్లోడ్ చేసిన హాల్ టికెట్ పై ఫోటో సరిగా ముద్రించి లేకుంటే, అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదువుకున్న విద్యాసంస్థ ప్రిన్సిపల్ అటెస్ట్ తో మూడు పాస్ పోర్టు ఫోటోలతో పాటు వెబ్ సైట్ లో పొందుపరిచిన ధ్రువీకరణ పత్రాన్ని పూర్తిచేసి ఇన్విజిలేటర్ కు అందించాలని తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్ ను, బ్లూ (లేదా) బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తో పాటు గుర్తింపు పొందిన ప్రభుత్వ ఒరిజినల్ ఐడెంటిటీ కార్డును తప్పనిసరిగా తమ వెంట తీసుకెళ్లాలని సూచించారు. పరీక్ష సమయ పాలనకు సూచికగా ప్రతీ అర్థగంటకోసారి బెల్ మోగుతుందని తెలిపారు. అదే విధంగా మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు బయోమెట్రిక్ విధానంపై అధికారులు, ఇన్విజిలేటర్ లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. ఈ సమీక్ష సమావేశంలో టీజీపీఎస్సీ రూట్ ఆఫీసర్, స్పెషల్ అబ్జర్వర్ శ్రీధర్ , డిపిఓ యాదయ్య,, ఇంటర్మీడియట్ ఆఫీసర్ మాధవి, మెప్మా పీడీ ఇందిరా, డిడి ట్రైబల్ వెల్ఫేర్ నీలిమ,పోలీసు శాఖ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ప్రభుత్వం పెద్ద పీట




**తూప్రాన్ డిసెంబర్ 12 (జనంసాక్షి) :** నైపుణ్యం గల క్రీడాకారులను గుర్తించడానికి రాష్ట్ర ప్రభుత్వం సీఎం క్రీడా పోటీలను నిర్వహించిందని తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిళ్ల జ్యోతి కృష్ణ తెలిపారు తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో తెలంగాణ ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా నిర్వహించిన సీఎం కప్ టోర్నమెంట్ క్రీడలలో గెలిచిన వారికి బహుమతులు అందజేసిన సందర్భంగా మాట్లాడారు క్రీడలలో గెలుపు ఓటములు సహజమని గెలిచినవారు ఓడినవారు మరింత ఉత్సాహంతో పోటీలలో గెలిచి జిల్లా రాష్ట్రస్థాయి జాతీయస్థాయి క్రీడాకారులుగా మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సాహాన్ని ఇస్తుందని ఉద్యోగాలలో అవకాశాలు వస్తాయని అని తెలిపారు వాలీబాల్, కబడ్డీ కోకో టీం ల విజేతలకు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ కౌన్సిలర్ జిన్నా భగవాన్ రెడ్డి, ఎంఈఓ సత్యనారాయణ కౌన్సిలర్లు పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా జమాల్పూర్ లక్ష్మీబాయి నర్సోజి క్రీడలను సమిష్టిగా పూర్తి చేసినందుకు ఫిజికల్ డైరెక్టర్ల ను సన్మానించారు. మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధు సానిటరీ ఇన్స్పెక్టర్ మన్నే భాస్కర్ ఇర్ఫాన్ వెంకటేష్ వినోద్ క్రీడాకారులు ప్రజలు పాల్గొన్నారు

## బైకుని ఢీకొట్టిన కారు

### అక్కడికక్కడే ఒకరు మృతి



**కౌడిపల్లి (జనంసాక్షి) :** మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం అంతారం గేటు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో చిలప్‌చేడ్ మండలం రహీం గూడా గ్రామానికి చెందిన నీరుడి కృష్ణ (42) అక్కడికక్కడే మరణించాడు. కౌడిపల్లిలో గురువారం రోజు మార్కెట్ కావడంతో నిత్యాసర వస్తువుల కోసం కౌడిపల్లి వెళ్లి తిరిగి ఇంటికి వెళ్తున్నాడు. మార్గమధ్యలోని అంతారం గేటు వద్ద టిఎస్15 ఎఫ్‌బి 9384 గల కారు ముందున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న నిరుడి కృష్ణ అక్కడికక్కడే మృతి చెందాడు. తనతో ఉన్న రెడ్యానాయక్‌కు కాలు విరిగింది. వారిని 108 అంబులెన్సులో నర్సాపూర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ముగ్గురు కూతుర్లు ఉన్నారు. కారులో నలుగురు వ్యక్తులు ప్రయాణిస్తున్నట్టు తెలిసింది. పోలీసులు కేసు దర్యాప్తు ప్రారంభించారు.

## స్వయం సేవక్‌ల సేవా సప్తాహం

### సమాజంలో మార్గదర్శకంగా ఆర్ఎస్ఎస్ సేవలు



**తలకొండపల్లి డిసెంబర్12(జనంసాక్షి):** గట్టుఇప్పలపల్లి శివాజీ శాఖ ఆధ్వర్యంలో గ్రామానికి ఏదైనా మంచి చేయాలనే సంకల్పంతో ఆర్ఎస్ఎస్ స్వయంసేవక్,లు సేవా సప్తాహం కార్యక్రమాలను ప్రతి గురువారం నిర్వహిస్తున్నట్లు జినుకుంట్ల భాస్కర్ తెలిపారు.గ్రామం నుండి కల్వకుర్తికి వెళ్లే దారిలోని కల్వర్టు దగ్గర చాలా ప్రమాదకరంగా గోతులు ఉన్నవని గమనించి ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు అందరూ కలిసి సిమెంటు కంకర కలిపి గోతులను పూడ్చారు.ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా రోడ్డులో ఉన్న గుంతలను పూడ్చినందుకు గ్రామస్తులు ఆర్ఎస్ఎస్ స్వయంసేవక్ సంఘ్ సభ్యులను అభినందించారు.ఆర్ఎస్ఎస్ శాఖ ఆధ్వర్యంలో సమిష్టి కృషితో గ్రామంలో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసాచారి,కళ్యాణ్కర్ సాయిరాం,దుబ్బ మల్లేష్,బోయినపల్లికృష్ణ,ఎదుర శేఖర్,కావలి రమేష్,ఎంగిరాజు,పెంటమాల మహేష్.శరత్,జినుకుంట్ల చంద్రశేఖర్,దేరంగుల ప్రవీణ్,పెంట మాలభాను ప్రసాద్,ఆలూరు శివ,గుండ్రాతి గణేష్,తదితరులు పాల్గొనడం పాల్గొన్నారు.

## వసతి గృహాన్ని సందర్శించి చర్యలు తీసుకోవాలి



**తాండూరు డిసెంబర్ 12(జనంసాక్షి) :** పట్టణంలోని సాయిపూర్ ఎస్టీ వసతి గృహ సంఘటన పై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ లీగల్ సెల్ నాయకులు న్యాయస్థానాన్ని కోరారు. వసతి గృహ విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటనపై లీగల్ సెల్ నాయకులు కె.గోపాల్, నరుకుల నరేందర్ గౌడ్ పిటిషన్ వేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తికి వసతి గృహ బాధలను వివరించారు. నాణ్యతలేని భోజనం తో వసతిగృహానికి చెందిన సుమారు 30 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. అనారోగ్యం పాలైన విద్యార్థినిలను ఎలాంటి సౌకర్యాలు లేని హాస్టల్‌లో ఉంచి వైద్య సేవలు అందిస్తున్నారని వివరించారు. అధికారులు నిర్వహకులకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా దైన్య స్థితిలోనే విద్యార్థులకు చికిత్సలు చేయిస్తున్నారని తెలిపారు. కావున వసతి గృహాన్ని సందర్శించి చర్యలు తీసుకోవాలని పిటిషన్ ద్వారా కోరారు. అదేవిధంగా విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించేలా ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు.

## కలెక్టర్ ఆకస్మిక తనిఖీ.. సిబ్బంది గైర్హాజరు

### వెను వెంటనే జిల్లా వైద్యాధికారి శ్రీరామ్



**పాపన్నపేట, డిసెంబర్12 (జనంసాక్షి) :** జిల్లా కలెక్టరు ఇలా వెళ్లగానే జిల్లా వైద్యాధికారి అదే బాటలో నడిచారు.వివరాల లోకి వెళితే..మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం పాపన్నపేట మండలంలోని పోడ్చన్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.పలు రికార్డులు పరిశీలించారు.సిబ్బంది గైర్హాజరు అయినట్లు రికార్డు పరిశీలనలో తెలిసింది.సిబ్బంది పనితీరుపై కలెక్టర్ అసంతృప్తి చెందారు.కాగా కలెక్టర్ వెళ్లిపోగానే వెను వెంటనే జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ సైతం హుటాహుటినా ఈ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు.ఈవిషయంపై జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ ను వివరాలు కోరగా..సమాచారం లేకుండా నలుగురు వైద్య అధికారులు సిబ్బంది,ప్రదీప్ రావు,సంధ్య,ఇందిరా,నాగరాజు గైర్హాజరు పట్ల సిబ్బంది(సంజాయిషీ)వివరణ ఇవ్వాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

